క్లుప్తంగా

నేటి నుంచి కరాటే శిక్షణ శిబిరాలు

నల్లగొండ టూటౌన్ : శావోలిన్, శోటాఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో నేటి నుంచి కరాటే శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు సంస్థ ఫౌండర్ నాంపల్లి కనకారావు తెలిపారు. శివాజీనగర్ మున్సిపల్ పార్కులో ఉదయం 5 నుంచి 6 గంటల వరకు, పద్మావతీనగర్ పార్కులో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా చైతన్యపురి కాలనీలోని ఐఎంఎస్ స్కూల్‌లో సాయంత్ర 5 గంటల నుంచి 6 గంటల వరకు, అమూల్య కాలనీలోని ఇండియన్ స్కూల్‌లో సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు శిక్షణ శిబిరాలు ఉంటాయని తెలిపారు. 5 సంవత్సరాల వయసు పైబడినవారు కరాటే నేర్చుకోవచ్చని అన్నారు. కాగా శనివారం కరాటే శిక్షణ శిబిరాల వాల్ పోస్టర్లను సినీ నటుడు సుమన్ ఆవిష్కరించారు. వివరాలకు 9849528349 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నల్లగొండ వాసికి డాక్టరేట్


పోలగాని మౌనిక

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని హ్యాపీ హోమ్స్ కాలనీకి చెందిన చెందిన పోలగాని వెంకటేశ్వర్లు–సరళ దంపతుల కుమార్తె పోలగాని మౌనిక డాక్టరేట్ అందుకుంది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.ఝాన్సీరాణి పర్యవేక్షణలో సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు యూనివర్సిటీ పీహెచ్‌డీని ప్రదానం చేశారు.

పాఠశాలల పరిశీలన

చిట్యాల : రీడింగ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెద్దకాపర్తి, వనిపాకల, వట్టిమర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లను రీడింగ్ క్యాంపెయిన్ స్టేట్ మానిటరింగ్ టీం అధికారి సీహెచ్.నర్సింగరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో రీడింగ్ సామర్థ్యాన్ని పెంచే విధంగా తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ జయకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

కనగల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ తరి రాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని దోరెపల్లి, పగిడిమర్రి ప్రాథమికోన్నత, కనగల్, చెల్లాయిగూడెం, శాబ్దుల్లాపురం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్, ఎస్‌ఎంసీ చైర్మన్లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషిచేయాలని కోరారు.

కార్మికుల శ్రమతోనే పరిశుభ్రంగా నీలగిరి

నల్లగొండ టూటౌన్ : మున్సిపల్ కార్మికుల శ్రమతోనే పట్టణం పరిశుభ్రంగా ఉందని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన నలుగురు మున్సిపల్ కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులది కీలక పాత్ర అన్నారు. మున్సిపల్ ఏసీపీ నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజాఅలీ, సుర్వి శంకర్, గడ్డం శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

రామగిరి(నల్లగొండ) : ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ 73వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం స్థానిక ఎల్ఐసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. అనంతరం అసోసియేషన్ జెండాను సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య ఆవిష్కరించారు. సంఘం కార్యదర్శి గోపాలకృష్ణ, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌దాస్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి ఎంపీ కోమటిరెడ్డి విరాళం


పుష్పగుచ్ఛం అందిస్తున్న వల్లాల గ్రామస్తులు

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. నాలుగు నెలల క్రితం గ్రామంలో పర్యటన సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తానని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు. హామీ మేరకు విరాళాన్ని శనివారం హైదరాబాద్‌లో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వల్లా గ్రామస్తులు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్–4 పరీక్ష

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలో గ్రూప్–4 పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. మొత్తం 10 పరీక్ష కేంద్రాల్లో 2585 అభ్యర్థులకు ఉదయం 2112 మంది, మధ్యాహ్నం 2107 మంది హాజరై పరీక్ష రాశారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. రూట్ ఆఫీసర్ జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి ఆయా పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

చిట్యాల : పట్టణంలోని నాలుగు కేంద్రాల్లో గ్రూప్–4 పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. నాలుగు కేంద్రాల్లో 960 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా ఉదయం 788 మంది (82శాతం)హాజరవగా 172 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 960 మంది అభ్యర్థులకుగాను 780 మంది(81.25శాతం)హాజరవగా 180 మంది గైర్హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీగా పరీక్ష నిర్వహించారు.

గ్రూప్–4 పరీక్షకు 76 శాతం మంది హాజరు

కేతేపల్లి : మండలంలో శనివారం నిర్వహించిన గ్రూప్–4 పరీక్షకు 76 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. కేతేపల్లిలో ఏర్పాటుచేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 962 మంది అభ్యర్థులకు గాను 742 మంది పరీక్షకు హాజరయ్యారని తహసీల్దారు(రూట్‌ఆఫీసర్) మధుసూదన్‌రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాలను జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి తనిఖీ చేశారు.

నార్కట్‌పల్లి : గ్రూప్–4 పరీక్ష నార్కట్‌పల్లిలో శనివారం ప్రశాంతంగా ముగిసింది. నార్కట్‌పల్లిలో 5 పరీక్ష కేంద్రాల్లో 1200 మంది అభ్యర్థులకు గాను 975 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 225 మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు పరీక్ష కేంద్రాల అధికారులు తెలిపారు. ఎస్ఐ సైదాబాబు పర్యవేక్షణలో ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

కట్టంగూర్ : మండలంలో శనివారం నిర్వహించిన గ్రూప్–4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 216 మంది అభ్యర్థులకు గాను 175 మంది, సాందీపని పాఠశాలలో 264 మందికి 205 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దారు శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు.


చిట్యాల : జెడ్పీహెచ్‌ఎస్‌లో పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులను తనిఖీ చేస్తున్న అధికారులు


మునుగోడు చౌరస్తాలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసిన ఐఎస్ఓ సంఘం సభ్యులు


కేతేపల్లిలో..


నార్కట్‌పల్లి : హాల్ టికెట్లు పరిశీలిస్తున్న అధికారులు

చండూరు : గ్రూప్–4 పరీక్షలు చండూరు మండల కేంద్రంలో శనివారం అధికారులు పకడ్బందీగా నిర్వహించారు. ఆరు పరీక్ష కేంద్రాల్లో 1992 మంది అభ్యర్థులకు గాను 1564 మంది హాజరు కాగా, ఉదయం 428 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం రెండో పేపర్‌కు 431 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. తహసీల్దారు రోడ్డులోని మరియా నికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో నలుగురు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిచ్చి ఓఎంఆర్ షీట్ అందించిన తర్వాత అభ్యర్థులు హాల్ టికెట్ నంబర్ వేసిన అనంతరం ఒరిజినల్ ఆధార్ కార్డు లేదని పరీక్ష కేంద్రం నుంచి బయటకు పంపించారు. మరో ఇద్దరు రెండు నిమిషాలు ఆలస్యంగా వచ్చారని కేంద్రంలోకి అనుమతించలేదు. బయటకు పంపించిన అభ్యర్థులు పరీక్ష పత్రం చూశారేమోనని అధికారులు, పోలీసులు కొంతసేపు టెన్షన్ పడ్డారు. అభ్యర్థుల నుంచి క్లారిటీ తీసుకున్న తర్వాత ఊపిరి పీల్చుకున్నారు. జిరాక్స్ ఆధార్ కార్డులను అధికారులు అనుమతించక పోవడంతో నలుగురు అభ్యర్థులు పరీక్షకు దూరం కావడంపై వెంట వచ్చిన బంధువులు ఆందోళన చేశారు.


చండూరు మరియానికేతన్ పరీక్ష కేంద్రం నుంచి బయటకు పంపబడిన అభ్యర్థులు

మునుగోడు: గ్రూప్–4 పరీక్ష మునుగోడులో శనివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 1728 మంది అభ్యర్థులకు 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 1394 మంది హాజరుకాగా 334 మంది గైర్హాజయ్యారు. నలుగురు పరీక్ష సమయానికి ఆలస్యంగా రావడంతో అధికారులు వారిని వెనక్కి పంపారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఐఎస్ఓ యూనియన్ సభ్యులు హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటుచేసి పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులకు సహకరించారు. పరీక్ష కేంద్రాలను స్థానిక తహసీల్దార్ నరేష్, చండూరు సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి

నార్కట్‌పల్లి : నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంతోపాటు మేజర్ గ్రామ పంచాయతీల్లో గ్రంథాయాలను ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. చెర్వుగట్టు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, ఉప సర్పంచ్ బోనాల శంకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండూరు శ్రీశంకర్, దుబ్బాక పావనిశ్రీధర్, మేడి శంకర్‌రెడ్డి, గోదాల వెంకట్‌రెడ్డి, ఖమ్మంపాటి వెంకటయ్య, భిక్షం, శివ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

నకిరేకల్ : మండలంలో ఏడుగురికి మంజూరైన ఎస్సీ కార్పొరేషన్ చెక్కులను పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, వైస్ ఎంపీపీ గోర్ల సరిత వీరయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చెట్టిపల్లి జానయ్య, నడికుడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తికి స్వల్ప అస్వస్థత

నకిరేకల్ : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. నార్కట్‌పల్లి మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం వడదెబ్బకు లోనయ్యారు. దీంతో నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకున్నారు.

హెల్త్ సబ్ సెంటర్‌కు శంకుస్థాపన

చిట్యాల : పట్టణంలోని ఏడో వార్డులో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇరవై లక్షల రూపాయల నిధులతో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జిట్ట పద్మ, కోనేటి కృష్ణ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, పోలెపల్లి సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య, చిత్రగంటి ప్రవీణ్, ముబీన్ పాల్గొన్నారు.


చిట్యాల : శంకుస్థాపన చేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

భూమి కబ్జాకు గురైందని ఫిర్యాదు

భాగ్యనగర్ వెంచర్‌లో గతంలో గ్రామ పంచాయతీకి కేటాయించిన పదిశాతం భూమిని కొందరు కబ్జాచేసి అమ్ముకుంటున్నారని ఆ వార్డుకు చెందిన డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దేవదాసుకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.

దేశానికి ఆదర్శంగా కేసీఆర్ పాలన

కట్టంగూర్ : సీఎం కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో రూ.30లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, జెడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ


స్టడీ మెటీరియల్ అందిస్తున్న సర్పంచ్ మంజుల

కేతేపల్లి : మండలంలోని కొండకిందిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో సమకూర్చిన నోటు పుస్తకాలు, బూట్లు, స్కూల్ బ్యాగులు తదితర మెటీరియల్‌ను శనివారం సర్పంచి గోలిమంజుల వేణుమాధవరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం మధు, ఉప సర్పంచ్ పెరిక ప్రభాకర్, ఎస్‌ఎంసీ చైర్మన్ సైదులు, దాతలు గోలి లక్షారెడ్డి, అల్లి సైదులు, కోట్ల సైదులు, అల్లి వెంకన్న, కిన్నెర సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

రామగగిరి(నల్లగొండ) : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల రక్షణకు మరో పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవన్‌లో తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నల్లగొండ పట్టణ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, యూనియన్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు సలివోజు సైదాచారి, దాసోజు ప్రభుచారి, అంజనేయులుచారి, జగదీశ్, సురేష్, నరసింహాచారి, జనార్దన చారి, సైదాచారి, సైదులు, మదనాచారి, కొల్లూజు శ్రీను, రాం బ్రహ్మచారి, యాదగిరి, వెంకటచారి పాల్గొన్నారు.

ఆలయానికి సామగ్రి విరాళం

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నవగ్రహ మండపానికి రూ.10 వేల విలువ గల స్టీల్ సామగ్రిని కాలనీకి చెందిన ముక్కు శ్రీను–వెంకటరమణ దంపతులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు అందజేత


బ్యాగులు పంపిణీ చేస్తున్న చల్ల శ్రీలత

కేతేపల్లి : మండలంలోని కాసనగోడు, బొప్పారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు చేయూతనందించారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్ల శ్రీలత ఆమె అత్తగారు చల్ల దేవకమ్మ జ్ఞాపకార్థం 180 మంది విద్యార్థులకు శనివారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. చల్ల విజయ్‌భాస్కరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు చల్ల పూలమ్మ కృష్ణారెడ్డి, కర్ర ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీని బలోపేతం చేయాలి

నకిరేకల్ : నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో శనివారం జరిగిన టీడీపీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పట్టణ కమిటీని నియమించారు. పార్టీ అధికార ప్రతినిధి నక్క రాంబాబేష్, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణారెడ్డి, గద్దపాటి వెంకటేశ్వర్లు, దొమ్మాటి సైదులు, అంతటి రాములు, సతీష్, ఎర్ర అంజయ్య, సైదులు, నిమ్మల సైదులు, సునీల్ పాల్గొన్నారు.

మోదీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టూటౌన్ : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 19వ వార్డులో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల్లో మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి రవికుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే సుస్థిర పాలన సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేపూరి రవీందర్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. బీజేపీ మండల రూరల్ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, పార్టీ విస్తరక్ బాబ్జీ సురేష్, నాయకులు గంజి గోవర్ధన్, మురాల లింగస్వామి, నాగచారి, అర్రూరి లింగస్వామి, మురాల తిరుమలేష్, రావుల వెంకన్న, తెల్సూరి నర్సింహ, మోర ధనుంజయ పాల్గొన్నారు.


నల్లగొండలో కరపత్రాలను అందజేస్తున్న బీజేపీ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి

అనాథలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

రామగిరి(నల్లగొండ): రాష్ట్ర ప్రభుత్వం అనాథ పిల్లలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) నాయకులు శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ అనాథ పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి ఉచితంగా కేజీ టూ పీజీ విద్యనందిస్తామని సీఎం కేసీఆర్ గతంలో హామీ ఇచ్చారని అన్నారు. 8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ హామీ అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నాయకులు బొజ్జ దేవయ్య, బొజ్జ నాగయ్య, బొజ్జ లింగస్వామి, బొజ్జ శ్రీను, బొజ్జ జలందర్, బీపంగి గణేశ్, బొజ్జ సైదులు, బొజ్జ శ్రీకాంత్, దేవి ప్రసాద్, బొజ్జ రాములమ్మ, గద్దపాటి లింగయ్య, అనాథ పిల్లలు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న ఎంఎస్పీ నాయకులు

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

రామగిరి(నల్లగొండ): పేదలకు ఇంటి నిర్మాణానికి 120 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట 3వ తేదీన నిర్వహించనున్న ధర్నా కరపత్రాన్ని శనివారం తిప్పర్తి మండల కేంద్రంలో పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్, ఆకిటి లింగయ్య, జంజిరాల ఉమా, గీత, రొట్టెల జానయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు, ఇతర ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నా ప్రచార కరపత్రాలను శనివారం నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకురాలు కందాల ప్రమీల విడుదల చేశారు. బొజ్జ చిన వెంకులు, మల్లం మహేష్, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, ప్రకాష్‌రావు, కృష్ణ, తాజేశ్వర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల సాధన కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 3న నిర్వహించతలపెట్టిన చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల అన్నారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల ముఖ్యనాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం చలో కలెక్టరేట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, గుత్తా వెంకట్‌రెడ్డి, డెంకల లింగయ్య, మక్క బుచ్చిరాములు, సతీష్, లింగప్రసాద్, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఎదుట నిరసన


నిరసన తెలుపుతున్న యూనియన్ నాయకులు

నల్లగొండ టూటౌన్ : సహకార బ్యాంకుల్లో రెండంచెల విధానాన్ని ప్రవేశ పెట్టాలని తెలంగాణ కో ఆపరేటీవ్ సెంట్రల్ బ్యాంక్ అసోసియేషన్ (టీసీసీబీఈఏ) యూనియన్ బాధ్యులు ఎం. కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కో ఆపరేటీవ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు సహకార బ్యాంకులకు మూలధనాన్ని సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్. రాజు, సుగుణకుమార్, రవీందర్‌కుమార్, శ్రవణ్, సంతోష్, అస్మా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు


తిప్పర్తిలో డాక్టర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు


శాలిగౌరారం : వైద్యాధికారులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రామగిరి(నల్లగొండ) : కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ ఎల్సీఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ సతీష్ కోడే, రీజియన్ చైర్‌పర్సన్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా తిప్పర్తి లయన్స్ క్లబ్, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా వైద్యురాలు డాక్టర్ అనూష, ఆర్‌ఎంపీల సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తిప్పర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా సత్యనారాయణ, జోన్ చైర్‌పర్సన్ ఎర్రమాద శ్రీనివాస్, సర్పంచ్ రొట్టెల రమేష్, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్‌లో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని 100 పడకల వైద్యశాలలో ఉన్న డాక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మిర్యాల కనకయ్య, కోశాధికారి మిర్యాల రమేష్ ప్రతినిధులు కోటగిరి శ్రీనివాస్‌లు, విశ్వనాథం, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్‌లో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల డాక్టర్లను సన్మానించారు. డిస్ట్రిక్ చైర్మన్ బొల్లం కృష్ణమూర్తి, క్లబ్ డాక్టర్లు మోహన్‌రెడ్డి, వీరబ్రహ్మం, హేమలత, శిరీష, అరుణ, వెంకటరమణ, సుశ్రుత, శోభారాణి, రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుదాస్, శ్రీకాంత్, క్లబ్ ప్రతినిధులు ఉప్పల సంతోష్, రేపాల సతీష్ అండెం వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, గుర్రం అంతయ్య తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : డాక్టర్లను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ..

శాలిగౌరారం : డాక్టర్స్ డే సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి వెంకన్న, ఆయుర్వేద మండల వైద్యురాలు వాసవిలను శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మారం వేణుగోపాల్‌రెడ్డి, చార్టర్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రతినిధులు బచ్చు ఆంజనేయులు, గుండ్ల రామ్మూర్తి, దునుక వెంకన్న, చిరబోయిన శ్రీనివాస్, వడ్లకొండ భిక్షం, వీరబాబు, మద్ది వెంకట్‌రెడ్డి, చిత్తలూరి శ్రీనివాసులు, గుజిలాల్ శేఖర్ బాబు, రామడుగు వెంకటరామశర్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శని త్రయోదశి పూజలు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని తులసీనగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా నవగ్రహ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శనీశ్వరుడికి పూజలు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో ఇటీవల నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం త్రయోదశి సందర్భంగా శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆరాల వెంకన్న, రావిరాల జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండలోని తులసీ నగర్‌లో నవగ్రహ పూజలు చేస్తున్న భక్తులు

సహకార దినోత్సవం

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం 101వ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు యాదవ్ జెండా ఎగురవేశారు. డైరెక్టర్లు కూరాకుల అంజయ్య, దోర్నాల రామచంద్రం, బొడిగె సైదులు, బుస్సు అంజమ్మ నర్సింహ, యాకారి మారయ్య, కక్కిరేణి రాములు, గడకారి చంద్రయ్య, తర్ర మల్లేష్, గోపగోని శంకర్, సీఈఓ రాజ మల్లేష్ పాల్గొన్నారు.

రైతుల శ్రమదానం

శాలిగౌరారం : మూసీ నదిపై రామన్నపేట మండలం పల్లివాడ వద్ద శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రధాన రాచకాల్వ హెడ్‌రెగ్యూలేటర్ సమీపంలో మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన రైతులు శనివారం ఆ గ్రామ సర్పంచ్ బండారు శంకర్, నీటి సంఘం మాజీ చైర్మన్ చాడ హతీష్‌రెడ్డి నేతృత్వంలో శ్రమదానం చేశారు. రైతులు తొట్ల పుల్లయ్య, వీరస్వామి, సాయిబాబు, పరమేశ్, చాడ సందీప్‌రెడ్డి, శంకర్, తూళ్ళ వెంకన్న పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

మర్రిగూడ : హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మొక్కలు అందిస్తున్నామని, వాటి సంరక్షణను ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 9వేల కుటుంబాలకు 54 వేల మొక్కలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఏపీఓ గుంటుక వెంకటేశం, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నల్లగొండ : రజకులు ఆర్థికంగా బలోపేతం కావడానికి 8 ప్రభుత్వ సంస్థల్లో దుస్తులు ఉతికే పనిని రజక సొసైటీలకే ఇవ్వాలనే సీఎం కేసీఆర్ నిర్ణయం చారిత్రాత్మకమని ఎంబీసీ జాతీయ కన్వీనర్, తెలంగాణ రజక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో రజక సొసైటీ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో దుస్తులు ఉతికే పనిలో రజకులు కాంట్రాక్టర్ కింద కూలీలుగా మారకూడదనే సదుద్దేశంతో సీఎం నిర్ణయం తీసుకున్నారని అన్నారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్, చిలకరాజు చెన్నయ్య, నరేష్, రాజు, రాములు, పట్టణ అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మర్రిగూడ : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలతోపాటు, ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు అందించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండా శ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, కొట్టం యాదయ్య, నీలకంఠం రాములు, సొప్పరి హనుమంతు, సుగుణమ్మ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.